## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:145 | శనివారం డిసెంబర్ 20 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

- సుధామూర్తి హెచ్చరిక: సోషల్ మీడియాలో తన పేరుతో వస్తున్న పెట్టుబడి వీడియోలు 'డీప్‌ఫేక్' (నకిలీ) అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి స్పష్టం చేశారు.
- పెట్టుబడుల స్కామ్: అధిక రాబడుల కోసం కొన్ని సంస్థల్లో పెట్టుబడి పెట్టాలని, తద్వారా నెలకు రూ.10 లక్షల వరకు సంపాదించవచ్చని ఆ వీడియోలో ఆమె చెబుతున్నట్లుగా సృష్టించారు.



2లో

## 'ఎక్స్'లో మోదీ హవా..

### టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే



- సోషల్ మీడియాలో ప్రధాని మోదీ హవా: గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన మొదటి 10 ట్వీట్లలో 8 ప్రధాని మోదీవేనని 'ఎక్స్' సంస్థ వెల్లడించింది.
- నెంబర్ వన్ ట్వీట్: రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్) బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2 లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో నిలిచింది.

2లో

## శబరిమల బంగారం చోరీ కేసు..

### ఈడీకి అప్పగింత

తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. ఈ సందరరేగా కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది.

పేజి 2లో






## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పేజి 2లో

## నబీన్ నాయకత్వంలో భాజపా మరింత అభివృద్ధి చెందాలి: సీఎం చంద్రబాబు

- నితిన్ నబీన్‌కు అభినందనలు: భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో కలిసి అభినందించారు.
- పార్టీ అభివృద్ధిపై ఆకాంక్ష: నబీన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందాలని చంద్రబాబు ఆకాంక్షించారు.
- మోదీ నాయకత్వంపై ప్రశంసలు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోందని, భారత బ్రాండ్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు లభించిందని కొనియాడారు.
- రైట్ లీడర్: ప్రధాని మోదీని "రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్" అని చంద్రబాబు అభివరించారు.



2లో

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు



2లో

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు



2లో

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్




అమరావతి: ఐటీ పెట్టుబడులు, యువత ఉద్యోగాలపై వైకాపా కుట్ర చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్, సత్వా వంటి సంస్థలపై కోర్టులో వైకాపా పిల్ వేసిందన్నారు. తాజాగా రహేజా ఐటీ పార్కుపైనా పిల్ దాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పేజి 2లో

## హరీశ్‌రావు పెద్ద మనసు..

### పేద విద్యార్థిని కోసం ఇంటిని తాకట్టుపెట్టి..!

- మాజీ మంత్రి హరీశ్‌రావు ఉదారత: పీజీ వైద్యవిద్య చదువుతున్న ఒక పేద విద్యార్థిని కోసం హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు.
- విద్యార్థిని మమత చదువు కోసం బ్యాంక్ రుణం కావాల్సి రాగా, సిద్దిపేటలోని తన సొంత ఇంటిని ఆయన తనఖా పెట్టారు.
- మమత చదువుకు ఏడాదికి రూ.7.50 లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంది. ఆస్తి పూచీకత్తు ఉంటేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేయడంతో ఈ నిరయం తీసుకున్నారు.



సిద్దిపేట: బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన పెద్ద మనసును చాటుకున్నారు. పీజీ వైద్యవిద్య చదువుతున్న ఓ పేద విద్యార్థినికి రుణం కోసం తన ఇంటిని తనఖా పెట్టారు. విద్యార్థిని మమత చదువు కోసం ఏటా రూ. 7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఏదైనా ఆస్తి తనఖా పెడితేనే రుణం ఇస్తామని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు ద ృష్టికి మమత, ఆమె తండ్రి రామచంద్రం తీసుకెళ్లారు. దీంతో ఆయన సిద్దిపేటలోని తన ఇంటిని తనఖా పెట్టి రూ.20 లక్షల విద్యారుణం ఇప్పించారు. విద్యార్థిని హాస్టల్ ఫీజు కోసం రూ.లక్ష నగదు అందజేశారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



2లో

## 24వ వార్డు లో పాడైపోయిన బోరు రిపేర్



**జనసముద్రంన్యూస్,పల్నాడు, డిసెంబర్ 19**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచన మేరకు మాచర్ల పట్టణంలోని స్థానిక 24వ వార్డులో పాడైపోయిన పబ్లిక్ బోరు ని మున్సిపల్ సిబ్బంది చేత బాగు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో 24వ వార్డు అధ్యక్షులు బొమ్మరబోయిన పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు బొజ్జా లక్ష్మయ్య, 55వ బూత్ ఇంచార్జ్ పుర్రు నాగేశ్వరరావు, వార్డు కమిటి నాయకులు పాల్గొన్నారని మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత నాయకులు కోమటి వీరు తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాల నందు జరిగిన కెరీర్ గైడెన్స్ & ఏపీ కెరీర్ యాక్టివిటీస్ ప్రోగ్రామ్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, డిసెంబర్ 19**

స్మోడల్ స్కూల్ పల్లెగుంత గురజాల ఆదర్శ పాఠశాల నందు నాలుగు రోజులుగా కెరీర్ గైడెన్స్ మరియు కెరీర్ యాక్టివిటీస్ ప్రోగ్రామ్ చేయడం జరిగినది. దీని ద్వారా విద్యార్థులు వివిధ రకాల చార్ట్స్ ,బొమ్మలు మరియు వివిధ రకాల కెరీర్ ప్రాజెక్టులను తయారు చేసి తమ యెక్క సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ రేవతి అలాగే ప్రిన్సిపాల్ ఉషశ్రీ పాల్గొని, విద్యార్థుల భవిష్యత్తు ఒక లక్ష్యం ఎలాగు నిర్దేశించుకోవాలి. దీని కొరకు ఎలా కష్టపడాలో తెలియజేశారు. అంతే కాకుండా వివిధ రకాల వృత్తులు (పోలీస్,డాక్టర్,నర్సులు,డ్రైవర్లు, పైలెట్లు, సైంటిస్ట్) మొదలయిన వాటి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ లో పని చేయుచున్న ఐటీ టీచర్ రామయ్య కడియం, ఆటోమోటివ్ టీచర్ కొరట భాస్కరరాజు పాల్గొన్నారు.

## నియామకాల్లో సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము






హైదరాబాద్: ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

"ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం" అని రాష్ట్రపతి అన్నారు.

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

**అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు**

భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం: డిప్యూటీ సీఎం భట్టి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి క ృషా?రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారుల తమ అనుభవాల పంచుకున్నారు.

అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి క ృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందరరేగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## జగన్ బంధువు అర్జున్‌రెడ్డిని విచారించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: క ృషా జిల్లా గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగన్ బంధువు అర్జున్ రెడ్డి విచారణ ముగిసింది. అర్జున్ రెడ్డి, వైకాపా నాయకులు స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టినందుకు 2024లో సిరిగిరి అర్జున్ రెడ్డిపై కేసు నమోదు చేశామని గుడివాడ టు టౌన్ సీఐ హనీష్ తెలిపారు. ఇటీవల ఆయనకు 41ఏ నోటీసులిచ్చామని, కేసు విషయమై విచారించినట్టు చెప్పారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

కొడాలి నాని అనుచరుడు అరెస్ట్

మరోవైపు వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు కూనసాని వినోద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నందున అతడిని గుడివాడ వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వినోద్ నుంచి రూ.50వేల నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైకాపా అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా జూద శిబిరాలు నిర్వహించినట్లు అతడిపై ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఆ శిబిరాలు నిర్వహిస్తుండటంతో పోలీసులు వినోద్‌పై కేసు నమోదు చేశారు.

## నబీన్ నాయకత్వంలో భాజపా మరింత అభివృద్ధి చెందాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివ ృద్ధి చెందాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను దిల్లీలో కలిసి అభినందించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.



"ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌ను కలసి అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన యువకుడు, ఉత్సాహవంతుడు. వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది దేశానికి కూడా చాలా కీలకమైన సమయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తింపు పొందే స్థాయికి తీసుకువచ్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్.. అది నరేంద్ర మోదీ. అలాంటి పార్టీకి ఈరోజు నబీన్ కీలక బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదం. వారి నాయకత్వంలో దేశం అన్ని విధాలా మరింత అభివ ృద్ధి సాధిస్తుందని ఆకాంక్షిస్తూ, మనసూర్తిగా అభినందనలు తెలుపుతున్నా" అని చంద్రబాబు తెలిపారు.

## 'ఎక్స్'లో మోదీ హవా.. టాప్ టెన్ పోస్టుల్లో 8 ప్రధానివే

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉంటారు. విదేశాల సందర్శనలు, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను 'ఎక్స్'(%ఠ%) లో పంచుకుంటారు. తాజాగా ఎక్స్ నిర్వహించిన "మోస్ట్ లైక్డ్" సర్వేలో మోదీ హవా కొనసాగుతోంది. గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్‌లు పొందిన 10 ట్వీట్లలో 8 ట్వీట్లు ప్రధానివే ఉన్నట్లు సోషల్ మీడియా సంస్థ వెల్లడించింది. వీటిలో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు ప్రధాని భగవద్గీత (రష్యా ఎడిషన్)ను బహుమతిగా ఇచ్చిన పోస్టు 6.7 మిలియన్ల వ్యూస్, 2లక్షలకు పైగా లైకులతో మొదటి స్థానంలో ఉంది. మిగిలిన స్థానాల్లో పుతిన్ పర్యటనకు సంబంధించిన రెండు పోస్టులు, వేదమూర్తి దేవవ్రత్ గురించి చేసిన పోస్టు, అయోధ్యలో ధ్వజారోహణ పోస్టు, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌కు వివాహ శుభాకాంక్షలు చెప్పిన పోస్టు, టీ20 వరల్డ్ కప్‌లో భారత అంధ మహిళల క్రికెట్ జట్టు విజయం సాధించిన పోస్టు, ప్రధాని ఒమన్‌కు వెళ్లినప్పుడు అక్కడి ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారం అందించిన పోస్టు ఉన్నాయి.

## ఆ వీడియో మాయలో పడొద్దు: రాజ్యసభ ఎంపీ సుధామూర్తి

మొదటి పేజీ తరువాయి

పలు సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని తాను సూచిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్న వీడియో ఫేక్ అని రాజ్యసభ ఎంపీ సుధామూర్తి పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టాలని తాను ఎప్పుడూ చెప్పనని.. ఇటువంటి డీప్‌ఫేక్ వీడియోల మాయలో పడొద్దని ప్రజలకు సూచించారు. వైరలైన వీడియో లో అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెట్టడానికి స్క్రీన్‌పై కనిపిస్తున్న లింక్‌పై క్లిక్ చేయమని వీక్షకులను కోరుతున్నట్లు చూపిస్తోంది. "ఇప్పటికే చాలామంది పెట్టుబడిదారులు ఇందులో చేరి, నెలకు రూ.10 లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఎక్కువ మంది దీనిలో చేరుతున్నందున రిజిస్ట్రేషన్లను నేటితో ముగిస్తున్నాం. అందుకే ఇందులో చేరాలనుకునేవారు వీడియో కింద కనిపిస్తున్న లింక్ ద్వారా వెంటనే చేరండి" అని సుధామూర్తి చెబుతున్నట్లు ఉంది.

మీకు ఓ వీడియో చూపిస్తాం.. మానవత్వం ఏమిటో చెప్పండి!

ఈ వీడియోపై సుధామూర్తి స్పందిస్తూ..డీప్‌ఫేక్ వీడియోలపై ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టాలని ఎవరికీ సూచించనని.. ఇటువంటి వీడియోలు చూసి ఎవరూ మోసపోవద్దని కోరారు. వాటి వెనక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శబరిమల బంగారం చోరీ కేసు..

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంలో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, ఇప్పటివరకు అరెస్టైన ఏడుగురికి సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. తద్వారా ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయనుందని సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇనార్మేషన్ రిపోర్టు నమోదు చేయాలంటే పోలీసు డాక్యుమెంట్లు తప్పనిసరి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో ఈడీ ఇప్పటికే ప్రాథమిక దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బ ృందం దర్యాప్తు చేస్తోంది. ఈ సమయంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బ ృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు

నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## జగన్‌కు యువతపై ఇంత ద్వేషమా?: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు."ఈ ప్రాజెక్టులతో ఏపీ యువతకు లక్షకు పైగా ఉద్యోగాలు అందించే అవకాశముంది. యువత భవిష్యత్తుపై జగన్‌కు ఇంత ద్వేషమెందుకు? రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలను అడ్డుకోవాలనే ఆలోచన సబబా?" అని లోకేశ్ నిలదీశారు.

# చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది,

● తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 19, 2025:





చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, భవనం మరింత విస్తరించేందుకు అదనంగా మరో 20 లక్షల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కమ్యూనిటీ భవనాన్ని దళిత సంఘాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్దేశిత నిబంధనలతో భవన నిర్వహణ కొరకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో భీమారం మండలంలో 25 లక్షల రూపాయలతో నేతకాని భవనం, జైపూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో జగ్జీవన్ రామ్ భవనం, చెన్నూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా భవనాలకు అదనపు నిధులు, మంజూరు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు భూమి కలిగి ఉన్నట్లయితే ప్రభుత్వం తరఫున భవన నిర్మాణానికి చేయూత ఇస్తామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వచ్చే విడతలో 70/80 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు, పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, మే నెల వరకు ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు, ఆసుపత్రిలో తగినంత సిబ్బంది నియామకానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 9 కోట్ల 55 లక్షల రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో చేపట్టిన సమీకృత కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. ప్రజలందరికీ ఒకే చోట కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచేందుకు సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మాంసకు ఉత్పత్తులకు సంబంధించి మార్కెట్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మాత శిశు ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 40 కోట్ల రూపాయలు, మందమర్రి మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలతో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అంబేద్కర్ భవనాన్ని ప్రజలు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చని, ఈ భవనంలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు ద్వారా వీధి వ్యాపారులకు ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటుచేసి ఒకే చోట ప్రజలందరికీ కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సమీకృత మార్కెట్ లో సామూహిక సౌచాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా పైప్ లైన్లు, 3 నీతి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేయడం జరిగిందని, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధితో పాటు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యాధికారులు, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
అనంతరం చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో సమీక్షించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆరే వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి,

●జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 19, 2025:





ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్, మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(సి ఏ పి) వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయం నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభం

హైదరాబాద్: వ్యక్తుల్లో గుణాలు కల్తీ అవ్వడానికి కారణం పుస్తక పఠనం తగ్గిపోవడమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ 38వ ఎడిషన్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రతి ఇల్లు లైబ్రరీగా మారినప్పుడు సమాజం కచ్చితంగా బాగుపడుతుందని మంత్రి అన్నారు. సాంస్కృతిక శాఖ నుంచి రూ.3 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి.. జిల్లా కేంద్రాల్లో పుస్తక ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని బుక్ ఫెయిర్ నిర్వాహకులకు సూచించారు. పుస్తక పఠనం ద్వారా విషయాన్ని అమూలాగ్రం అవగాహన చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బుక్ ఫెయిర్ వంటి మంచి కార్యక్రమానికి తమ సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, నాయకులు గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదివిన వారు ఎప్పటికైనా గొప్ప స్థాయికి చేరుకుంటారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. పుస్తకం చదివే అలవాటు ఉంటే ఆత్మ పరిశీలన చేసుకోవడం చాలా సులువు అవుతుందని, అది విజయానికి దారితీస్తుందని చెప్పారు. చిన్ననాటి నుంచే పుస్తక పఠనం అలవడితే భవిష్యత్తు బంగారుమయంగా అవుతుందన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేషనల్ బెనిఫిట్స్ ఫ్యామిలీ స్కీం భర్తచనిపోయిన వారికి 20000/- రూపాయలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 18



మైనంపల్లి ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ వాజ్పేయి నగర్లో నేషనల్ బెనిఫిట్స్ ఫ్యామిలీ స్కీం ప్రకారం భర్త చనిపోయిన వారికి 20000/- రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వంతరపున అందచేసే విధంగా మల్కాజిగిరి ఎమ్మార్వో కి అప్లికేషన్లు అందచేసి సాధ్యమైనంత తొందరగా సాయం అందేవిధంగా చూడాలని ఎమ్మార్వో ని కోరడం జరిగింది... అందుకు ఆయన నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటదని మాట ఇచ్చిన ఎమ్మార్వో అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అంటూ రానున్న రోజుల్లో ప్రజలకు సేవ మరియు ప్రజా సమస్యలపై పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తూ ముందుకు కొనసాగడం జరుగుతుందని పిట్టల నాగరాజు తెలిపారు

## వైన్స్ షాపును, ఇనుప సామాను స్క్రాప్ దుకాణాన్ని తొలగించాలి

... మీనా నగర్ కాలనీవాసుల ఆందోళన

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా






భువనగిరి పట్టణం లోని మీనా నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ వైన్స్ షాప్ పర్మిట్ ను తొలగించాలని కాలనీ వాసులు వైన్స్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనా నగర్ కాలనీకి వెళ్లే దారిలో వైన్స్ షాప్ స్క్రాబ్ షాప్ లు తెరిచిన నుండి మూసేంతవరకు మందుబాబులు ఫుల్లుగా మద్యం సేవించి రోడ్డుపై పడిపోవడం అలాగే మలవిసర్జన చేయడం ద్వారా దుర్గంధ వాసన వస్తుందని అన్నారు.మహిళలు చిన్నపిల్లలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైన్స్ షాపును తొలగించాలని జిల్లా కలెక్టర్ కి ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశామని వారి నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు.కాలనీ దారిలో పాత ఇనుప సామాన్ షాప్ ఉందని వారు దారిలో అడ్డంగా వేస్తున్నారని వాటితో కాలనీ వాసులు కిందపడిపోయారని గాయాలు జరిగాయని ఎన్నారు. వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మద్యం షాపును ఇక్కడి నుంచి తరలించి తమ సమస్యలను పరిష్కారించాలని కోరారు.పరిష్కారం కాకపోతే కాలనీ వాసులం పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునాథ్, శివాజీ యూత్ సభ్యులు పోతునక్ సన్నీ, కరిపే నరేష్, సురేష్. కాలనీ వాసులు తంగేళ్లపల్లి లక్ష్మణాచారి, బండారు బాలరాజు, పి వెంకటేష్ , శివారెడ్డి, సుదర్శన్, లక్ష్మీ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి.

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్. తెలిపారు. ఆమనగలు పట్టణంలో ఈనెల 22న పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఆమనగల్లు కోర్టు ఆవరణలో శుక్రవారం సచివాలయం ముట్టడి, పాదయాత్ర విజయవంతం పై బార్ అసోసియేషన్ సభ్యులు. సన్నాహక సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్.అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాదయాత్ర విజయవంతం పై చర్చించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం రూపకల్పన ప్రభుత్వం పై ఒత్తిడికి పాదయాత్ర. చేపడుతున్నట్లు తెలిపారు. నాలుగు ప్రధాన డిమాండ్లతో సచివాలయం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా న్యాయవాదుల రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని, 41 ఏ పిఆర్ పిసి చట్టం సవరించాలని, న్యాయవాదులకు ఆరోగ్య భీమా రూ .2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకురూ.10 వేలు స్టైఫండ్ ఇవ్వాలని యాది లాల్ కోరారు. 22న ఉదయం 10 గంటలకు ఆమనగల్లు కోర్టు ఆవరణలో పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పాదయాత్రలో పలు బారాసోసియేషన్ల సభ్యులు, న్యాయవాదులు. పాల్గొంటున్నట్లు తెలిపారు. మొదటిరోజు కందుకూరు వరకు పాదయాత్ర కొనసాగుతుందని, రెండవ రోజు తుక్కుగూడ వరకు, మూడవరోజు. సచివాలయం వరకు పాదయాత్ర ఉంటుందని వివరించారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సన్నాహక సమావేశంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు. ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ. సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్. కోశాధికారి కొప్పు కృష్ణ. గ్రంథాలయ సెక్రటరీ పసుపుల మల్లేష్. క్రీడా కార్యదర్శి ఏ శేఖర్. మరియు సభ్యులు.సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్. మల్లేష్. మధు గౌడ్, గణేష్ గౌడ్, జగన్ గౌడ్, సంతోష్. దేవేందర్. శివ శంకర్. మహేశ్వర్. మహేష్, బిక్యానాయక్. సర్దార్ నాయక్. శ్రీనివాస్, శిరీష్. శ్రీశైలం, రమేష్. నరేందర్. రామచందర్. మహేష్. తదితరులు పాల్గోన్నారు.

# కల్వకుంట్ల కేటీఆర్ ను చూస్తే జాలేస్తుంది..

●సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిపోయినా
●విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాల ఏంటి...
●వేరే జిల్లాల పర్యటనలకు వెళ్లడం చూస్తే నవ్వు వస్తుంది..
●అసమర్థుడి జీవ యాత్ర లాగా కేటీఆర్ టూర్లున్నాయి..
●ఓడిపోయిన సర్పంచ్ లను ఓదార్చడం కోసం ఆయన ఓదార్పు యాత్రలు చేస్తున్న..
●కవిత దెబ్బకు కూలిపోతున్న పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ నానా పాట్లు పడుతున్నాడు..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

బిఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోయిన తర్వాత విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే కేటీఆర్ మానసిక స్థితి పైన డౌట్ వస్తుంది..రాష్ట్ర వ్యాప్తంగా 12703 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ 8,335 సర్పంచ్ లను గెలుచుకుంది.. బీఆర్ఎస్ , బీజేపీ కలిపి 4,221 సర్పంచ్ లు గెలుచుకున్నారు..అంటే కాంగ్రెస్ పార్టీ కి 66 శాతం సీట్లు వచ్చాయి... కేటీఆర్ విజయోవత్సవ సభ నిర్వహించిన యాదాద్రి జిల్లాలో మొత్తం 480 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు



290 చోట్ల విజయం సాధించారు.. బీఆర్ఎస్ సర్పంచ్ లు 165 మంది, బీజేపీ వాళ్లు 13 మంది గెలిచారు. దాదాపు గా 60 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీ సాధించింది.. మరీ కేటీఆర్ ఎందుకు విజయోత్సవాలు, ఆత్మీయ సమ్మేళనాలు ఎందుకు నిర్వహించినట్లు..? ఆడో ఇడో గెలిచిన సర్పంచ్ లను కాపాడుకోవడం కోసం కేటీఆర్ తాపత్రయ పడుతున్నాడు.. గ్రామాల్లో స్థానిక సమీకరణాల వల్ల కొన్ని చోట్ల బీఆర్ఎస్ వాళ్ల ను గెలిపించారు.. కేసీఆర్ ఫామ్ హౌస్ నిద్ర, కేటీఆర్ గెస్ట్ హౌస్ పాలిటిక్స్ చూసిన తర్వాత ఆ సర్పంచ్ లు కూడా బీఆర్ఎస్ లో మిగలరు.. అందుకే కేటీఆర్ హడావుడి సభలు నిర్వహించి వాళ్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడు.. దౌర్జన్యం చేసి గెలిచారని కాంగ్రెస్ పైన కేటీఆర్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు.. పోలీసులతో కలిసి బెదిరించారని అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాడు.. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు దిగి దౌర్జన్యాలు చేస్తే బీఆర్ఎస్ నుంచి సర్పంచ్ లు ఎలా గెలిచారు..? మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచ్ లు గెలిచే వాళ్లా..? పదేళ్లలో ప్రతిపక్షాల తరుపున గెలిచిన ఏ ఒక్కరిని పార్టీలో ఉండనివ్వకుండా ప్రలోభాలు పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు..

2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు చేసింది.. అయినా అప్పుడు మా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదురొడ్డి నిలబడ్డారు.. అధికారం పోయాక కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు.. సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా .. చిన్న చిన్న ఘటనలు తప్పితే ఎక్కడా ఒక పెద్ద ఘర్షణ జరగలేదు.. కేటీఆర్ మాత్రం నోటికొచ్చిన ఆరోపణలు చేసి శునకానందం పొందుతున్నాడు.. పదేళ్లలో అభివృద్ధి చేశామని, మూసీ ని ప్రక్షాళన చేశామని కబుర్లు చెపుతున్నాడు.. యాదాద్రి జిల్లాలో అంత అభివృద్ధ చేస్తే ఆలేరు, మునుగోడు, భువనగిరి లో ఎందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా జనం ఓడించారు..? కేటీఆర్ పిచ్చి మాటలు వినడానికి తెలంగాణ ప్రజలు తెలివి తక్కువ వాళ్లు కాదు.. కేటీఆర్.. నువ్వెన్ని ప్రయత్నాలు చేసిన బీఆర్ఎస్ ఇక లేదు.. నీ పార్టీ పని ఖతం.. బీఆర్ఎస్ పడవకు కవిత పెద్ద బొక్క పెట్టింది.. అది నడి సముద్రం మునిగిపోయే నావ లాంటిది.. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కేటీఆర్ కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు.. అప్పటి వరకు పార్టీ లో నీ పోస్టు ఉంటుందో ఊడుతుందో చూసుకో .. కల్వకుంట్ల కవిత ఒక వైపు, హరీష్ రావు మరో వైపు నీ పార్టీకి గుండు కొట్టే పనిలో ఉన్నారు.. ముందు పార్టీని కాపాడుకో.. ఆ తర్వాత నువ్వు మిగిలితే చూద్దాం .. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ దే విజయం.. అసెంబ్లీలో గెలిచాం... పార్లమెంటులో బీఆర్ఎస్ ను జీరో చేశాం..కంటోన్మెంట్ లో మూడో స్థానానికి నెట్టాం.. జూబ్లీహిల్స్ లో 25 వేల మెజార్టీతో గెలిచాం.. సర్పంచ్ ఎన్నికల్లో చిత్తు చేశాం..

# విపత్తు సమయాల్లో ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

●కలెక్టర్లకు సూచనలు చేసిన సీ.ఎస్. రామకృష్ణారావు

జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 19: (కోహెడ ప్రసాదరావు)

ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సివిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సివిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి




అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.

**జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ...**

విపత్తు నిర్వహణ శాఖ వివరాలు ఎప్పటికపుడు అప్డేట్ చెయ్యాలి. అన్ని శాఖల అధికారులు మీ వద్ద ఉన్న డాటా ను శాఖకు అందించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా విపత్తు సంభవిస్తే వెంటనే స్పందించడానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, డిఎచ్ఓ సువర్ణ, డిసిఎస్ఓ తనూజ, డిపిఓ స్వరూపరాణి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణేష్ రామ్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ధర్మారెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి, డిఎంఅండ్ఎచ్ఓ ధనరాజ్, ఫైర్, ట్రాన్స్పోర్ట్, నీటిపారుదల, మున్సియల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్న ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అద్భుతమైన వైద్య సేవలను అందిస్తున్నాయని, సామాన్య ప్రజలు ప్రసూతి సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది, గసికంటి సోనియా-కుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అద్భుతమైన జానపద పాటలు రాసిన సోనియా, ప్రభుత్వ వైద్యంపై భరోసాతో, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యమైన ప్రసూతి సేవలను సమాజంలో ప్రచారం కల్పించడానికి ఇక్కడ బాబుకు జన్మనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ




ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారని, అదే బాటలో విద్యావంతులు, యువత సామాన్యులను ప్రోత్సహించాలని కోరారు. గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్, హుజురాబాద్ సహా జిల్లాలోని వివిధ ప్రధాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ తదితర నిధులు ద్వారా 15 కోట్ల విలువ చేసే వివిధ పరికరాలు అంబులెన్సులు బెడ్లు కిట్లు అందజేశారని కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులు జిల్లా ఆరోగ్యశాఖకు రావడం ఆనందకరమని జిల్లాలోని వివిధ పరిశ్రమలు దాతలు, నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదర్శంగా ఇదే బాటలో నడుస్తూ ఆసుపత్రులకు సహాయం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం శ్రమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. 24 గంటల పాటు గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ కేంద్రాలకు రావాలని ఈ సందర్భంగా వైద్యురాలు అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, ఉడుత రాము, గసికంటి విశేష్ మరియు ఆస్పత్రి సిబ్బంది శోభ, రమ్య, రాజేశ్వరి, శారద కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార రంగంలో దిట్ట... గాజుల వెంకన్న

జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 19: (కోహెడ ప్రసాదరావు)



కష్టపడి పని చేస్తే సాధించనిది అంటూ ఏదీ ఉండదని వ్యాపార రంగంలో దిట్టగా పేరు గడించిన గాజుల వెంకన్న నిరూపించారు.

సామాన్య కుటుంబంలో సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ళ గ్రామంలోని సామాన్య రైతు కుటుంబంలో గాజుల ఐలయ్య లచ్చవ్వ దంపతులకు జ్యేష్ట సంతానముగా గాజుల వెంకన్న జన్మించారు. తండ్రి ద్వారా సంక్రమించిన వ్యవసాయాన్ని తొలుత చేసినా, ఆ తర్వాత గ్రామంలో చిన్న పాటి కిరాణం కొట్టు నడుపుతూ, వ్యాపారంలో పేరు గడించాలన్న లక్ష్యంతో మండల కేంద్రంలోని కోహెడలో శ్రీ రామాంజనేయ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్ సిమెంట్ దుకాణం పెట్టి వ్యాపార రంగంలో అడుగు పెట్టారు. పోటీ ఫంథాలో నడుస్తున్న వ్యాపార రంగంలో నిలదొక్కుకోవడం కష్టమే అయినా పది సంవత్సరాల శ్రమ ఫలితం ప్రస్తుతం వ్యాపార రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించేలా దారి చూపింది. భార్య యశోద పిల్లలు శ్రావిక, వికాస్ ల సహకారంతో తాను మరింతగా వ్యాపార రంగంలో రాణించినట్లు గాజుల వెంకన్న వివరించారు. వ్యాపార రంగాన్ని లాభదాయకంగాను, వ్యాపారస్ఫూర్తితో కాకుండా సామాన్య జనానికి అందుబాటులో సరసమైన ధరలకు విక్రయించేలా దోహదపడేందుకు తాను బహు ప్రాధాన్యత ఇచ్చినట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. నిర్మాణ రంగానికి కావలసిన సామాగ్రి విక్రయించడం వల్ల ఎక్కువమంది వినియోగదారులతో సత్సంబంధాలు ఏర్పడడానికి దారితీసింది. ప్రస్తుతం కోహెడ వర్తక సంఘం కోశాధికారిగా ఈయన పనిచేస్తున్నారు. నీతి నిజాయితీలకు కట్టుబడి ఉండి వ్యాపారం సాగిస్తే తప్పకుండా మంచి పేరు ఇవ్వడమే కాకుండా, లాభాలను అర్జించి పెడుతుందని తన స్వానుభవముగా తెలుసుకున్న నిజమని ఆయన చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాణ్యమైన సరుకులు, సరసమైన ధరలకు విక్రయించడం వల్ల కొనుగోలుదారుల నమ్మకాన్ని పొందడమే కాకుండా వ్యాపారంలో పేరు సాధించడం సులభమని అన్నారు.

# న్యూ రాంనగర్ లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...

**దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్...**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ,:



కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీలో ఎన్నో యేండ్లుగా ఉన్న మంచినీటి సమస్యకి శాశ్వత పరి ష్కారం చేసి ఇంటింటికి నల్ల అందించి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. పట్టణ సమీపంలోని 8వ వార్డు రాంనగర్ కాలనీలోని అమృత్ పథకం 2 కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పురపాలక సంఘాలను అభివృద్ధి చేయడం కోసం భువనగిరి పట్టణానికి ఏడు కోట్ల పైగా నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా నూతన పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని 8వ వార్డు న్యూ రాంనగర్ కాలనీ ఏర్పడి పది సంవత్సరాలకు పైగా కావస్తున్న భువనగిరి పురపాలక సంఘం మంచినీటి కుళాయిల ద్వారా ఇంటింటికి నీళ్లు రాక పట్టిపీడిస్తున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ సభ్యుల సహకారంతో పట్టణాన్ని మరియు వార్డులోని న్యూరాంనగర్ కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి మంచినీటి పథకం ద్వారా ఈ కాలనీలో మూడు ఇంటర్నల్ లింకుల ద్వారా గేటు వాళ్లను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మంచి నీటిని అందించే విధంగా కాలనీలో ఉన్న ఇతర అభివృద్ధి పనులను సైతం త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు బెల్లం కొండ ఉపేందర్,కంతం నరేష్,బెల్లం కొండ సురేష్, సుబ్బారావు, పబ్లిక్ హెల్త్ ఏఈ లోకేష్ మరియు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులకు సన్మానం

జన సముద్రం న్యూస్





యాదాద్రి భువనగిరి జిల్లాలో (ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలు) నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులకు సన్మానం %డ% ఆత్మీయ సమావేశంలో పాల్గొన బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి

బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు, ఫైళ్ల శేఖర్ రెడ్డి , గ్యాదరి కిషోర్ కుమార్ ,బుడిద బిక్షమయ్య గౌడ్ ,చిరుమర్తి లింగయ్య కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలు సర్పంచులు.. నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, రాజపూర్ రాగల సంతోషి శ్రీనివాస్, జనగం పాండు, ఎడ్ల వెంకట్ రెడ్డి, బండా సోమవారం జంగయ్య, ఉప సర్పంచ్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# " ప్రజావాణి " భారత దేశంలో ఎక్కడా అమలు జరగడం లేదు

- 74 శాతం సమస్యల పరిష్కారం గొప్ప విజయం
- ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణా రావు, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ చిన్నారెడ్డి

సీఎం ప్రజావాణి వంటి కార్యక్రమం భారతదేశంలో ఎక్కడా అమలు జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై భట్టి ప్రసంగించారు. ప్రభుత్వం, పాలన ప్రజల కోసమే అని సీఎం రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ సహచరులు అంతా కలిసి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి అని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని పరిష్కారం చేయడానికి ప్రతి మంగళ, శుక్రవారాలు రెండు రోజుల పాటు క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకొని 74% సమస్యలు పరిష్కారం చేయడం గొప్ప విజయమని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజావాణి పెట్టడమే కాదు వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో దృష్టి సారించి ఉద్యోగ బృందం ప్రయత్నం చేయకపోతే 74% విజయం సాధ్యం కాదని తెలిపారు. ఇంకా పరిష్కారం కానీ పైప్ లైన్ లు వంటి అంశాలను పరిష్కరించే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఏ సంకల్పంతో ప్రజావాణిని ప్రారంభించామో ఆ లక్ష్యం నెరవేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం క్రమంతప్పకుండా కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ఉన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన వారు ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు అని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో విజయ గాధలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పనిచేశారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చానని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ఆలోచన, పాలన, వ్యవహారం అంతా ప్రజలకే అంకితం అని అన్నారు. రాష్ట్రంలోని సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలి అనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఏమాత్రం భయం లేకుండా ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణిని ఆశీర్వదించండి.. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు వెళదామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ ప్రజల సమస్యేల పరిష్కార వేదిక సీఎం ప్రజావాణి అని పేర్కొన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని వారు అన్నారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో సీఎం ప్రజావాణిలో ఒక లక్ష 07, 829 దరఖాస్తులు అందగా అందులో 64,623 దరఖాస్తులు పరిష్కారం అయ్యాయని, మిగతా 48, 064 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని, సమస్యల పరిష్కారం 74% శాతం ఉందని తెలిపారు. సిబ్బంది, అధికారులు ఎంతో ఓపికతో ప్రజల సమస్యలు వింటూ పరిష్కారం చూపుతున్నారని చిన్నారెడ్డి అభినందించారు. సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజావాణి లక్ష్యాలను, సాధించిన పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, హౌసింగ్ శాఖ కార్యదర్శి వీ.పీ. గౌతమ్, సీ జీ జీ చైర్మన్ రవి గుప్తా, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన, తదితరులు పాల్గొన్నారు. సీఎం ప్రజావాణి ద్వారా లబ్ది పొందిన వివిధ వర్గాల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మాట్లాడారు. పదేళ్ల క్రితం ఆర్టీసీలో సర్వీస్ నుంచి డిస్మిస్ అయిన 242 మంది డ్రైవర్స్, కండక్టర్స్ కు ప్రజావాణి ద్వారా తిరిగి ఉద్యోగాలు రావడం, కోర్టు కేసుల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న 1,750 మందికి ప్రజావాణి ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాట్ కావడం, ఆరోగ్య సమస్యలు పరిష్కారం కావడం, గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం వంటి అనేక విజయ గాథలు ఈ కార్యక్రమంలో లబ్దిదారులు తెలిపారు.

# ఉపాధి రక్షణ కోసం 22న ప్యాట్నీ గాంధీ విగ్రహం వద్ద నిరసన

- 23న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- నరేగా నిధుల్లో కేంద్రం వాటా తగ్గించడం సరిగాదు
- ఉపాధి చట్టాన్ని నిర్వీర్యాన్ని చేయడాన్ని ఖండించండి
- రాముడు పేరు వచ్చేలా పేరు పెట్టి పేదల పొట్ట గొట్టడం ఎంత వరకు సబబు
- చట్టపరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తాం
- మీడియా సమావేశంలో వామపక్ష పార్టీల నేతలు



కొట్లాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు గ్రామీణ ప్రజలంతా కలిసికట్టుగా నడవాలనీ, ఈ నెల 22 సికింద్రాబాద్‌లో ప్యాట్నీలోని గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసనలను కూడా విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్ష పార్టీల నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ...ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. కేంద్రం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించుకోవడం, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం అందులో భాగమేనని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను లాక్కున్న మోడీ సర్కారు మళ్లీ భారం మోపడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పనిముట్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని ముసాయిదా బిల్లులో పేర్కొనడం దుర్మార్గమని విమర్శించారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలనే డిమాండ్ ను పట్టించుకోకుండా ఉన్న కూలీల సంఖ్యను తగ్గిస్తున్నదని ఎత్తిచూపారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వీబీ జీ రామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలనీ, రోజువారీ కూలి రూ. 600గా నిర్ణయించాలని సూచించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఈటీ నర్సింహ మాట్లాడుతూ... రాముడి సెంటిమెంట్, మతం మత్తులో ప్రజలను ముంచి దేశ సంపదను మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కార్పొరేట్లకు, భూస్వాములకు ఆంటకంగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ పోతున్నదని విమర్శించారు. ఓ పక్కన ఇందిరాగాంధీ, నెహ్రూ, గాంధీ మీద రాజకీయ దాడి చేస్తూనే మరోవైపు దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం అన్ని పార్టీలను కలుపుకుని ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ... 2047 కల్లా దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలనే ఉద్దేశ్యంతో మోడీ పాలనలో ఆర్ ఆర్ ఎస్ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నదని తెలిపారు. భావజాల రంగంలో వేగంగా తీసుకొస్తున్న మార్పుల గురించి వివరించారు. అదే సమయంలో కార్పొరేట్ల లాభాలకు అటంకంగా ఉన్న వ్యవసాయ, కార్మిక చట్టాలను మారుస్తూ పోతున్నదని విమర్శించారు. అదే సమయంలో ఆర్థిక వనరులపై దాడి చేసి రాష్ట్రాలను తన గుప్పిట్లో పెట్టుకుంటున్న తీరును ఎత్తిచూపారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్ మాట్లాడుతూ..ప్రజలకు గ్యారెంటీ, భరోసానిచ్చే చట్టాలను నిర్వర్యం చేస్తూ పేదల హక్కుల మీద మోడీ సర్కారు దాడి చేస్తున్నదని విమర్శించారు. జాయింట్ పార్లమెంటరీ, స్టాండింగ్ కమిటీలో కనీసం చర్చకు పెట్టకుండా ఏకపక్షంగా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ..ప్రజల ముందు రాష్ట్ర ప్రభుత్వాలను బదనాం చేసి తాను బలపడేందుకు మోడీ సర్కారు ఇలా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతున్నదన్నారు. కార్పొరేట్ల ఆస్తులను రెట్టింపు చేసేందుకు జైశ్రీరాం పేరును వాడుకుంటున్నదని విమర్శించారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత ఆర్.వీ. ప్రసాదర్ మాట్లాడుతూ..పథకానికి రాముడి పేరు అర్థం వచ్చేలా పెట్టి పేదల పొట్టగొట్టేలా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, అబ్బాస్, సీనియర్ నేత డీజీ నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# 10.5 హెయిర్ ఆయిల్ పట్టివేత..



రాజస్థాన్లో తయారైనటువంటి హెరాయిన్ ని హైదరాబాదులో

అమ్మకాలు జరుపుతుండగా దినేష్ లోదా అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద ఉన్నటువంటి 10.5 గ్రాముల హెరాయిన్ ని స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ సీఐ సౌజన్య తెలిపారు.

దినేష్ లోదా అనే వ్యక్తి హైదరాబాదులో రాజస్థానీ కుటుంబీకులకు వంటలు చేస్తూ జీవనోపాధి గడుస్తూ ఉంటాడు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్నటువంటి హిరాయిన్ ని పలువురుకి అమ్మకాలు జరుపుతూ అదనపు ఆదాయాన్ని సంపాదిస్తున్నట్లు సిఐ సౌజన్య తెలిపారు. పట్టుకున్న విలువ సుమారు.. రూ. 60 వేల మేరకు ఉంటుందని అంచనా వేశారు. బేగం బజార్లో అమ్మకాలు జరుపుతుండగా నిందితుడితో పాటు హెరయిన్ స్వాధీనం చేసుకొని బేగంపేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. నూతన సంవత్సరం రాబోతున్న సందర్భంగా డ్రగ్స్, గంజాయి, ఎన్ డి పి ఎల్ మద్యం రాకుండా మరిన్ని దాడులు చేపట్టాలని హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి డి టి ఎఫ్, అండ్ ఫోర్స్ మెంట్ విభాగాలనుకు ఆదేశించారు. డి టి ఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ డ్రగ్స్ పట్టుకోవడం పట్ల ఏఎస్ శ్రీనివాసరావు కూడా అభినందించారు.

## సిపిఐ(ఎం) మద్దతునిచ్చిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

సిపిఐ(ఎం) మద్దతునిచ్చిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలుఇటీవల మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) బలపర్చిన అభ్యర్ధులను గెలిపించిన ప్రజానీకానికి పార్టీ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నది. పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డులు సభ్యులకు అభినందనలు. డబ్బు, మద్యం, రకరకాల ప్రభావాలు విచ్చలవిడిగా పనిచేస్తున్న ఈ ఎన్నికల్లో 19 జిల్లాల్లో 91 మంది సర్పంచ్‌లు, 124 ఉపసర్పంచ్‌లు, 1300 వార్డులకు పైగా వార్డు మెంబర్స్ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. గెలుపొందిన అభ్యర్థులు గ్రామ అభివృద్ధికోసం, ప్రజలకు అండగా నిలబడుతూ సమస్యలు పరిష్కారం చేసే విధంగా పనిచేస్తూ, ప్రజా ప్రతినిధులుగా ఆదర్శవంతమైన పాత్ర నిర్వహిస్తారని ఆశిస్తున్నాం. అలాగే వామపక్ష పార్టీల తరపున గెలిచిన అభ్యర్థులకు, ఓట్లు వేసిన ప్రజానీకానికి కూడా ధన్యావాదాలు తెలియజేస్తున్నాం. గ్రామాల్లో జరిగిన ఎన్నికల్లో కూడా కోట్లు, లక్షల రూపాయలు ఖర్చు పెట్టినట్లు వార్తలు వచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో బిఆర్ఎస్,కాంగ్రెస్ సర్దుబాటుతో గెలవడం, కొన్ని ప్రాంతాల్లో స్వంతంగానే గెలవడం జరిగింది. సిపిఐ(ఎం) బలంగా వున్న ప్రాంతాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలసి ఓడించేందుకు పనిచేశారు. అయినా వీటన్నింటినీ ఎదుర్కొంటూ సిపిఐ(ఎం) విజయం సాధించిన పంచాయితీలు వున్నాయి. ఓటు అనేది సరుకుగా మారింది. డబ్బున్న వారు, పెట్టుబడిదారులు కొందరు ప్రజలకు సేవచేసే దృక్పథం లేకుండా పోటీచేసే స్థితి కూడా కన్పించింది. ఓట్లు కొనుగోలు చేశారు. ప్రజల తరపున పోరాడే వారిని ఓడించేందుకు ప్రయత్నించారు. వీటన్నింటికి వ్యతిరేకంగా సిపిఐ(ఎం) ప్రజలను చైతన్యం చేసే కృషి చేయాల్సి వున్నది. ప్రజల కోసం ఉద్యమాల ద్వారా నిరంతరం పనిచేస్తూ, వామపక్షాల బలం పెంచేందుకు ప్రయత్నం చేయాల్సిన అవశ్యకత వున్నదని, ఆ దిశగా ప్రజా ప్రతినిధులు , పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపునిస్తున్నది.

## హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - HISFF 2025

**రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**







ఇవాళ ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు నిజంగా చాలా సంతోషంగా ఉంద ని హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – HISFF 2025మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని చెప్పాలి. హైదరాబాద్ అంటేనే ఇప్పుడు సినిమా. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నార ని అన్నారు పెద్ద సినిమాలు ఒక వైపు చీషార్ట్ ఫిల్మ్ మరో వైపు. కానీ కొత్త టాలెంట్ ఎక్కువగా ఇక్కడినుంచే వస్తుంది. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయి. కొత్తగా ఆలోచించడానికి కొత్తగా ట్రై చేయడానికిచీ తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి. ఈ రోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టార ని పేర్కొన్నారు సినిమాటోగ్రఫీ మంత్రిగా నేను ఒక విషయం స్పష్టంగా చెప్తున్న..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంద ని మంచి టాలెంట్‌కు అవకాశం రావాల ని యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి అదే మా ప్రభుత్వ ఆలోచన అని మా లక్ష్యం చాలా సింపుల్. తెలంగాణనుదేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా మార్చాల ని అనుమతులు ఈజీగా ఉండాలి. సదుపాయాలు బాగుండాలి. అందుకోసం ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంద ని తెలిపారు ఈ ఫెస్టివల్‌లో నాకు ప్రత్యేకంగా నచ్చిన విషయం ఒకటి ఉంది. నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం. ఎనిమిది రాష్ట్రాల కథలు ఇక్కడ మనం చూస్తున్నాం. హైదరాబాద్ అంటే మినీ ఇండియా. అని ఇలాంటి కార్యక్రమాలు మన దేశాన్ని ఇంకా దగ్గర చేస్తాయి. ఇక్కడ ఉన్న ప్రతి ఫిల్మ్ మేకర్‌కు నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. అవార్డు వచ్చినా రాకపోయినా మీ కథకి విలువ ఉంది. 15–20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి. ముందుకు వెళ్లండ ని అన్నారు ఈ ఫెస్టివల్‌ను ఇంత బాగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ టీమ్‌కి అభినందనలు. పాల్గొన్న అందరికీ, వచ్చిన అతిథులందరికీ శుభాకాంక్షల అని హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – HISFF 2025అధికారికంగా ప్రారంభమైందని ప్రకటిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# సనాతన ధర్మం

## కాపాడుకోవడం అందరి బాధ్యత

**- కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకున్న బాలయ్య, బోయపాటి**



వారణాసిలోని కాశీ విశ్వనాథ స్వామిని అఖండ-2 బృందం దర్శించుకుంది. నటుడు నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి కలసి కాశీని సందర్శించారు. అఖండ 2' చిత్రానికి వస్తున్న అపూర్వ స్పందన నేపథ్యంలో చిత్రయూనిట్‌తో కలిసి బాలయ్య ఆధ్యాత్మిక నగరమైన కాశీకి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. నేటి తరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 'అఖండ 2' సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, ఆ పాత్ర తనకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చిందని బాలకృష్ణ వెల్లడించారు. ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను నిర్మాతలు, దర్శకుడు కలిసి కలసి సినిమా గురించి వివరించారని బాలయ్య పేర్కొన్నారు. సినిమా సందేశం, సనాతన ధర్మంపై ఉన్న అంశాలు ఆయనను ఆకట్టుకున్నాయని చెప్పారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ 2' భారీ అంచనాల మధ్య డిసెంబర్ 12న థియేటర్లలోకి వచ్చింది. విడుదలైన తొలి రోజునుంచే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. బాలకృష్ణ అఘోరగా కనిపించిన లుక్, పవర్‌ఫుల్ డైలాగ్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఫస్ట్ వీక్‌లోనే గట్టి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, ఇప్పుడు కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ విజయవంతంగా రన్ అవుతోంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట కలిసి నిర్మించారు. ఎస్.ఎస్. థమన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. సంయుక్త మీనన్, హర్షాలీ మల్హోత్ర కీలక పాత్రల్లో నటించి కథకు మరింత బలం చేకూర్చారు. 'అఖండ 2' విజయం నేపథ్యంలో కాశీలో స్వామివారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, ఈ సినిమా తన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని బాలకృష్ణ తెలిపారు. ఇది కేవలం తెలుగు సినిమా కాదని, భారతీయులందరి చిత్రమని పేర్కొన్నారు. మంచి సినిమా కోసం చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో సక్సెస్ ఈవెంట్ నిర్వహించిన టీమ్ ఇప్పుడు ఉత్తరాదిలో సినిమాని ప్రమోట్ చేస్తోంది.

# దురంధర్ కలెక్షన్ల వర్షం

## నెట్‌ఫ్లిక్స్‌లో భారీ ఆఫర్




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.



# నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.

# ఓ మంచి సినిమా ప్రయత్నంలో ఉన్నాం

## డెకాయిట్‌పై అడవి వేష్ కామెంట్

ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు




మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ...

మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గనిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# మెగా ఫ్యాన్స్‌తో అనిల్ రావిపూడి మీట్ అండ్ గ్రీట్



అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి నుండి వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కనుకాగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది మన శంకర వరప్రసాద్ గారు.ఈ నేపథ్యంలో మెగాస్టార్ అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి. ఫ్యాన్స్ కి గిఫ్ట్ హ్యాంపర్లు తో పాటు నూతన సంవత్సర క్యాలండర్స్, మనశంకర వరప్రసాద్ టీ షర్ట్స్..పెన్ తో పాటు స్వీట్స్ మరికొన్ని మరికొన్ని బహుమతులు అందజేశారు. సినిమాకు సంబందించిన ముచ్చట్లతో పాటు ఇతర విశేషాలను కూడా ఫ్యాన్స్ తో పంచుకున్నారు మేకర్స్. అలాగే మెగాస్టార్ చిరు నుండి వింటేజ్ కామెడీ సినిమా వచ్చి చాలా కాలం అయింది ఇప్పుడు అలంటి సినిమాను ఇస్తున్నందుకు దర్శకుడు అనిల్ రావిపూడికి అభినందనలు తెలిపారు. వింటేజ్ స్టైల్ చిరు కామెడీ టైమింగ్ కు అనిల్ రావిపూడి మేకింగ్ కలగలిపి మన శంకర వరప్రసాద్ గారు సూపర్ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# ఐటీ సోదాలు.. ఆ వార్తలను ఖండించిన నటి

ముంబయిలోని తన నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారంటూ వచ్చిన వార్తలను నటి శిల్పాశెట్టి ఖండించారు. దాడులు జరగలేదని ఆమె తరపు లాయర్ ప్రకటన విడుదల చేశారు. రూ.60 కోట్ల కేసు విషయంలో తదుపరి విచారణకు సంబంధించిన ఫాలోఅప్ కోసం ఐటీ అధికారులు వచ్చారని లాయర్ పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తే తగిన చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని లాయర్ హెచ్చరించారు.

డిసెంబర్ 17న ఆదాయపు పన్ను శాఖ కరాటకలోని శిల్పాశెట్టి బాస్టియన్ రెస్టరంట్‌లో సోదాలు నిర్వహించింది. నిబంధనలను ఉల్లంఘించి లేట్‌నైట్ పార్టీలకు అనుమతించినందుకు బెంగళూరు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అలాగే, డిసెంబర్ 18న శిల్పాశెట్టి నివాసంలో ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా నటి వీటిపై స్పష్టతనిచ్చారు. ఇదిలాఉండగా.. పలు వివాదాల్లో చిక్కుకున్న శిల్పా.. త్వరలోనే 'అమ్మకై' పేరుతో కొత్త రెస్టరంట్‌ను ప్రారంభించనున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఇటీవల ఓ ప్రకటన విడుదల చేశారు.



# బిజినెస్ రిఫార్మర్ అవార్డు రాష్ట్రానికే గర్వకారణం..!




**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ సంస్థ ప్రకటించిన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డ్ దక్కడం రాష్ట్రానికే గర్వకారణమని పుడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు శుక్రవారం ఓ ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తిదాయకమని, రాష్ట్రాభివృద్ధి ,నవతరం ప్రగతికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పాలన విధానాలు, పారిశ్రామికావృద్ధికి చేపడుతున్నసంస్కరణలుకచ్చితంగా సత్ఫలితాలనిస్తాయని హర్షం వ్యక్తం చేశారు.
ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏపీ మరింత పురోగమిస్తోందని **ఈ సందర్భంగా**· రేగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జంగారెడ్డిగూడెం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్తా పుట్టినరోజు

## జంగారెడ్డిగూడెం ఎంబి సోషల్ క్లబ్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 19**

ముఖ్యఅతిదులుగా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు , మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగ లక్ష్మి ఏలూరు యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని మరియు నియోజకవర్గ ముఖ్యనేతలు, స్థానిక నాయకులు, యువనాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమానికి సాంకేతిక ఊతం..!

## మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి..!




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 19**

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం ద్వారా పారదర్శక సేవలను ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు 5 జీ మొబైల్స్ ను అందజేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద మెడిటేషన్ భవనం నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, టీచర్లకు మొబైల్స్ ను అందజేశారు.
ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం బాల్య వివాహాలకు నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అంగన్వాడీలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరంకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మహిళలు, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్ది , పారదర్శక సేవల అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబువారిసంక్షేమానికి సాంకేతికతనువేళవిస్తున్నారని చెప్పుకొచ్చారు.
ఎటువంటిఅవినీతికి తావివ్వకుండా మంచి పేరున్న కంపెనీ మొబైల్స్ ను అంగన్వాడీలకు అందిస్తున్నామని పేర్కొన్నారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఘాతంలోకి నెట్టిన జగన్ రెడ్డి రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని.., అస్తవ్యస్తంగా ఉన్న అన్నీ వ్యవస్థలను చంద్రబాబు గాడిన పెడుతున్నారని వివరించారు.
సామాజిక రుగ్మతగా ఉన్న బాల్య వివాహాలను రూపుమాపడానికి అంగన్వాడీలు తమవంతు పాత్ర పోషించాలని కోరారు. అంగన్వాడీల ఉన్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కృష్ణవేణి, సూపరైజర్లు జ్యోతి, అన్నపూర?, దుర్గా, ఉమాదేవి, సామాజికవేత్త గోవిందరెడ్డి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత వీరారెడ్డికి ఎమ్మెల్యే ఘన నివాళి..!



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 19**

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు తెల్లూరి వీరారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.
**ఈ సందర్భంగా** విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం గ్రామంలో పర్యటించారు. వీరారెడ్డి పార్థివ దేహానికి పూలమాలలతో అంజలి ఘటించి, నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే క్షమించను..!

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 19**

ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.
**ఈ సందర్భంగా** ఆయన మాట్లాడుతూ..,
ప్రజా వినతులను కింది స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతి సమస్యపై బాధ్యతగా వ్యవహరించి, పరిష్కరిస్తే.., ప్రజాదరార్ లో ప్రజలు తనను కలవాల్సిన పని ఉందని చెప్పారు.
ఎమ్మెల్యేకు నియోజకవర్గ స్థాయి ప్రజల 46 అర్జీలు అందించగా .., అందులో రెవిన్యూ, భూ వివాదాలు , నూతన పింఛన్లు వంటివి అర్జీలు ఎక్కువగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఉత్తేజభరితంగా జరిగిన రసజ్ఞ జాతీయ నాటకోత్సవాలు

- ప్రేక్షకులను ఆలోచింపజేసిన నాటక ప్రదర్శనలు
- ప్రేక్షకులను ఉత్సాహరచిన కళారూపాల ప్రదర్శనలు,
- చివరి రోజున ప్రేక్షకులను మెప్పించిన ధన్యోస్మి,ముళ్ళ తీగలు నాటకాలు,



**జనసముద్రం న్యూస్,మద్దిలపాలెం, విశాఖపట్నం,డిసెంబర్20**

రసజ్ఞ 10వ జాతీయ నాటకోత్సవాలు సందర్భముగా బహుభాషా నాటకాలను స్థానిక కళాభారతి ప్రాంగణంలో ప్రదర్శించారు,
,తొలిరోజు మంజునాథ దర్శకత్వంలో హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ సభ్యులు డ్రగ్స్ కు వ్యతిరేకంగా 90నిమిషాలు నిడివిగల నాటికను ప్రదర్శించారు,, ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది అని ఉత్సవాల నిర్వాహకుడు డాక్టర్ వేమాలి త్రినాథ్ చెప్పారు,, తొలిరోజుకార్యక్రమానికి మాజీ రాష్ట్ర మంత్రివర్యులు దాడి వీరభద్రరావు,స్టార్ హీరో మేకర్ డాక్టర్ సత్యానంద్ ,రియల్టర్ రామకృషన తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,,మహిళా రంగస్థల నటీమణులు డాక్టర్ ప్రతిభ,పవిత్ర, హేమా వెంకటేశ్వరీ తదితరులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు,,నాటిక ప్రదర్శనకు ముందు ప్రదర్శించిన కోలాట కళారూపం ప్రేక్షకులను అందరినీ ఆకట్టుకుంది,,
రెండో రోజు జరిగిన నాటిక ప్రదర్శనలో భాగంగా హిందీ బెంగాలీ పాటలకు కలకత్తా, విశాఖ లకు చెందిన కళాకారులు నృత్య ప్రదర్శన చేశారు,, అనంతరం దేబేసిస్ దత్తా దర్శకత్వంలో దాలియా బెంగాలీ నాటకాన్ని ప్రదర్శించారు,,
ఈ కార్యక్రమానికి విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,,
18వ తారీఖున రసజ్ఞ కళాకారులచే డాక్టర్ వేమాలి త్రినాథ్,హేమవేంకటేశ్వరి దర్శకత్వం లో ధన్యోస్మి అనే నాటికను ప్రదర్శించారు,అనంతరం నవరస ఆర్ట్స్ దియేటర్ వారు దండు నాగేశ్వరరావు గారి రచనలో ముళ్ళ తీగలు నాటికను ప్రదర్శించారు,, రెండు నాటికలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వేమాలి త్రినాథ్ హేమా వెంకటేశ్వరి చెప్పారు,, ఇ రెండు నాటకాలలో పి సిహెచ్ నాయుడు,ఆదినారాయణ,న ృసింహ, ఎమ్ వి వి సత్యనారాయణ, ఎమ్ రమా,తేజ,యశ్వంత్, ఏ నారాయణ,మదన్, జిగ్నాస్, సాయి, నిరుపమ,ఏం మదీనా,నటించారు,రాజు,డప్పు ప్రసాద్,సంగీతం అందించారు,, గిరిధర్, పివిఆర్ మూర్తి లైటింగ్ అందించారు,,ఈ ప్రదర్శనలు కు ముందు రాజేశ్వరి నాట్య బ ృందం ప్రదర్శించిన కోలాట న ృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి,,క్యాప్షన్ సర్విసెస్ లిమిటెడ్,పవర్ రియల్ ఎస్టేట్,సిఎంఆర్, కంకటాల సౌజన్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించామని జాతీయ నాటక ఉత్సవాల ప్రధాన నిర్వాహకుడు డాక్టర్ వేమాలి త్రినాథ్ చెప్పారు,,

# మాచర్ల సిఐ వెంకటరమణ ను సత్కరించిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్




**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 19**

మాచర్ల నియోజకవర్గ (ఏపీఈఎమ్జేఏ) ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపియూడబ్ల్యుజే అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా మాచర్ల సిఐ వెంకటరమణ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
తురక కాంతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిఐ వెంకటరమణ (అలియాస్ గబ్బర్ సింగ్) 100 మంది పైగా నిరుపేదలైన విద్యార్థినీ, విద్యార్థులకు నెల్లూరు లో ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగింది. ఆ కోచింగ్ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యారు. వీరిలో 5 మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ సీఐ వెంకటరమణ ను మాచర్ల నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియాతరపున ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కాపవరపు సాయినాథ్(ఎబిఎన్), గౌరవ అధ్యక్షులు దూదేకుల సయ్యద్ జాన్(బిగ్ టీవీ),
కార్యదర్శి బండ్ల ఉదయ్ కిరణ్ (మెగా 9), కోశాధికారి ఎస్.ఎం.సుభాని(మున్సిఫ్ టీవీ), ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఖాశిం(టీవీ 9), పి.చెన్నకేశవ(టీవీ5), ఎస్.కె. అక్బర్ జానీ(ఎన్టీవీ), వై.రామచంద్రారెడ్డి(1 టివి), చిన్న నాయక్(4 సైడ్స్), సురేష్(బి టివి), సునీల్ నాయుడు(సిటీ న్యూస్)జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణ లో 'నవోదయం 2.0- మార్పు' కార్యక్రమం

## నాటుసారాయి వృత్తిని మానిన కుటుంబాలకు రుణాల మంజూరుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 19:**

ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సామాన్యయముగా "నవోదయం 2.0" లో భాగంగా 'మార్పు' కార్యక్రమం చింతలపూడి MLA శ్రీ.సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించబడింది.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వంచేపట్టిన ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగతంలో నాటుసారా తయారీ, విక్రయం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమైనప్పటికీ, ప్రస్తుతం ఆ వృత్తిని పూర్తిగా మానుకొని చట్టబద్ధ జీవన విధానాన్ని అవలంబిస్తున్న కుటుంబాలకు పునరావాసం, ఆర్థిక స్థిరత్వం మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు తమ అవసరాలు మరియు ప్రతిపాదిత ఉపాధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలు సమర్పించవచ్చు. తరువాత వాటిని పరిశీలించి, అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసి, స్వయం ఉపాధికి మార్గదర్శకాలు, అవసరమైన శిక్షణ, బ్యాంకింగ్ సదుపాయాలు అందిచనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రజల ఆదాయ వృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదల ఈ పథకం ద్వారా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు:
శ్రీమతి బి. శ్రీలత, డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరుశ్రీ కె.వి.ఎన్. ప్రభు కుమార్, అసిస్టెంట్ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు జి పాండురంగారావు, అసిస్టెంట్ ప్రొహెషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్
మరియు APD లు

1. మహాలక్ష్మి
2. అనిత
3. కమల
4. కృపానందం
5. పద్మావతి
6. డిప్యూటీ తహసీల్దార్ చింతలపూడి

మరియు గ్రామ మహిళ పోలీస్ శాఖ అధికారులు పి.అశోక్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, చింతలపూడి, ఎక్సైజ్ ఎస్సైలు చింతలపూడి మరియు వారి సిబ్బందితో పాటు బ్యాంకు సిబ్బంది ప్రతినిధులు మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.
**ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ**
"నాటుసారాయి వృత్తిని వీడి, సమాజంలో నిలదొక్కుకోవాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న 'మార్పు' కార్యక్రమం గొప్ప సహాయాన్ని అందిస్తోంది. ఇది వారి ఆదాయాన్ని పెంచి, కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది. 'నవోదయం 2.0' గ్రామీణ అభివృద్ధి దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని పేర్కొన్నారు.
అదే సమయంలో హెచ్చరికగా
"ఎవరైనా మళ్లీ నాటుసారా తయారీ, విక్రయం లేదా రవాణా వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే, ఎలాంటి రాయితీలు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.
ప్రభుత్వం చేపట్టిన ఈ "మార్పు" కార్యక్రమం గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వం, ఉపాధి ప్రోత్సాహం,సమాజ శ్రేయస్సుకోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని అధికారులు అభివర్ణించారు.

# 22నఒంటిమిట్ట సిద్ధవటం మండల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలుద్దాం..

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరావెంకట నర్సయ్య



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 19:**

ఒంటిమిట్ట, సిద్ధవటం మండల ప్రజలకు మరియు జేఏసీ నాయకులకు వినయ పూర్వక విజ్ఞప్తి. ఏమనగాఈనెల 22 తారీకు అనగా సోమవారం ఉదయం 10 గంటలకు కడప జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి మన రెండు మండలాలకు చెందిన అందరూ నాయకులు కార్యకర్తలు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడురాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య పిలుపునిచ్చారు శుక్రవారం ఆయన హరిత హెూటల్ లో విలేకరులతో మాట్లాడారు.మన రెండు మండలాల ప్రజల గుండెల చప్పుడు కలెక్టర్ ను ముందు ఆవిష్కరించాలని సవినయంగా మీ అందరికీ విజ్ఞప్తి చేశారు.
కార్యక్రమానికి జేఏసీ తరఫున అందరూ హాజరై దిగ్విజయం చేయాలని ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు రెండు కూడా జిల్లా కేంద్రమైన కడపలోనే ఉండేలా నారా చంద్రబాబునాయుడు గారిఆదేశాలువచ్చేంతవరకు మనము సంఘటితంగా శాంతియుతంగా ఒక ప్రజాఉద్యమంలా పోరాట ధోరణిలోఉద్యమించాలనిప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆహ్వానించారు. సోమవారం ఉదయం 10 గంటలకు కడప కలెక్టరేట్ కు వెళ్లి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని హృదయపూర్వకంగా సవినయంగా విజ్ఞప్తి చేశారు .

## భక్తి శ్రద్ధలతో జరుగుతున్న క్రిస్మస్ దీపారాధన కార్యక్రమం,



**జనసముద్రం న్యూస్,జ్ఞానపురం,విశాఖపట్నం,డిసెంబర్20,**

క్రిస్మస్ దీపారాధన కార్యక్రమం గత 4రోజులుగా త్రీవ్ర చలిని సైతం లెక్కచెయ్యకుండా భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొంటున్నరు అని ఆర్ సి యం భక్త సంఘాల నాయకులు బేతా జోసెఫ్ చెప్పారు,,దీపారాధన కార్యక్రమం లో భాగంగా ఈ రోజు సెబాస్టియన్ కాలనీ ప్రాంతంలో దీపారాధన కార్యక్రమం జరిగింది అని కార్యక్రమములో భాగంగా రెవరెండ్ ఫాదర్ రవితేజ తన యొక్క అమూల్య సందేశాన్ని ఇచ్చారు,

అనంతరం రెవరెండ్ ఫాదర్ జాన్ ప్రకాష్ ఆధ్వర్యంలో దివ్య పూజబలి కార్యక్రమం నిర్వహించారు,,

## పులిచర్ల ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్, పెదగంట్యాడ, విశాఖపట్నం,డిసెంబర్20,**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన జీరో ప్రాపర్టీ మార్గదర్శి బంగారు కుటుంబం స్ఫూర్తితో, స్వర్గీయ పులిచెర్ల నరసింహారావు,కృషనవేణి, పల్లాసింహాచలం ఆశీస్సులతో పులిచర్ల ట్రస్టు ఆధ్వర్యంలో దారిద్రయ రేఖకు దిగువన ఉన్న 200 కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు అందించామని ట్రస్టునాయకులుపులిచెర్లఫణికుమార్ యాదవ్ చెప్పారు, ఈ నెల 21వ తారీఖున గంగవరం ప్రాంతంలో 4S హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ట్రస్టు నాయకులు పులిచెర్ల ఫణి కుమార్ యాదవ్ తెలియజేశారు,,గంగవరం ప్రాత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు,,

## రియల్ దందా పై చర్యలు ఎక్కడ....?



**(జన సముద్రం) (రాజుపాలెం :)**

వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం కోసం నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. అనధికార వెంచర్లపై కఠిన చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంతో మూడు వెంచర్లు..ఆరు ప్లాట్లుగా మారింది మండలంలోని రెడ్డిగూడెం గ్రామం శివారులో పుట్టగొడుగుల్లా రియల్ దందా కొనసాగుతోంది. లే అవుట్ లేని ప్లాట్ల విక్రయాలు, అక్రమ వెంచర్లు నిరోధించడంలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నిబంధనల ప్రకారం తొలుత వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేయించాలి. 33 అడుగుల వెడల్పుతో బీటీ రోడ్లు, సరిపడా కాల్వలు నిర్మించాల్సి ఉంటుంది. విద్యుత్తు స్తంభాలను అమర్చి, నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలి. లే అవుట్ చేసే స్థలంలో పచ్చదనం కోసం మొక్కలు నాటడంతోపాటు 10 శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి.. నిబంధనల మేరకు లే అవుట్లో ప్లాట్లను కొనుగోలు చేసే వారి నుంచి కేవలం నిర్మాణ రుసుం మాత్రమే పంచాయతీలు వసూలు చేస్తాయి. కానీ ఇవన్నీ ఎక్కడా జరగడం లేదు. లే అవుట్ లేని ప్లాట్లను కొనుగోలు చేసిన సామాన్యులకు ఇంటి నిర్మాణ కష్టాలు వెంటాడుతున్నాయి.



## టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబును సన్మానిస్తున్న ఇన్చార్జి ఎంపీడీవో మరియదాస్

**పుల్లల చెరువు,డిసెంబర్ 20 జనసంద్రం న్యూస్.**

పుల్లలచెరువు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి(ఎఫ్.ఏసీ)గా పరిపాల నాధికారి.ఎం.మరియదాసు ను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు.ఎంపిడివో మరియదాసు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడివో గా పనిచేసిన వి.సంజీవరావు డిప్యుటేషన్ పై ఒంగోలు లోని డ్వామా కార్యాలయానికి వెళ్లారు. ఎంపిడివో గా బాధ్యతలు చేపట్టిన మరియదాసు ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంచార్జి ఏరీక్షన్ బాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఇంచార్జి ఏరీక్షన్ బాబు కు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా నూతన అధ్యక్షున్ని కలిసిన చింతలపూడి కాపు సంఘం సభ్యులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్19**



ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శాసనసభ్యులు బడేటి రాధాక ృష?య్య (చంటి) గారిని చింతలపూడి పట్టణ కాపు సంఘం తరఫున కలిసి అభినందనలు తెలియజేశారు జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని అలాగే కాపుల అభివృద్ధికి ఎమ్మెల్యేగా మరియు పార్టీ అధ్యక్షుడిగా తమ వంతు క ృషి చేయాలని కాపుల అభివ ృద్ధికి క ృషి చేయాలని కాపు సంఘం సభ్యులు ఎమ్మెల్యే గారిని నూతన అధ్యక్షుని కోరారు దీనికి స్పందించిన నూతన అధ్యక్షులు తప్పకుండా నా వంతు ప్రయత్నం నేను చేసి మన కాపుల అభివ ృద్ధికి అలాగే జిల్లాలో తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చింతలపూడి శ్రీకృష్ణ దేవరాయ పట్టణ కాపు సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు కొత్త పూడి శేషగిరిరావు, గౌరవ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని), అధ్యక్షులు మంచనపల్లి రాఘవేంద్రరావు, సెక్రెటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), ట్రెజరర్ తోట పూర్ణచంద్రరావు, కోట శ్రీనివాస్, బొల్లం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ గా నియమితులైన నాగులపాటి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, డిసెంబర్ 19**

పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ గా నాగులపాటి వెంకట శ్రీనివాసరావు ను నియమిస్తూ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా వారు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఆయనకు ఒకేషనల్ టీచర్ వెంకటేశ్వర్లు నాయక్ అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే చిర్రి



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిధి జీలుగుమిల్లి న్యూస్ డిసెంబర్ 19**

ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉల్లాసమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.

ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలోని శ్రీ రామచంద్ర మిషన్ – హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ నందు ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మడివి పుల్లారావు, బద్దె ముత్యాలరావు, రావుల నాని తదితరులు హాజరై పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

### - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి డిసెంబర్ 19 న్యూస్ జీలుగుమిల్లి న్యూస్**

డిసెంబర్ 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో దినం సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు.

శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బరింకలపాడు, జీలుగుమిల్లి మండలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో దినానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

**ఈసందర్భంగా రేగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,** పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని సూచించారు.

ప్రతి చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు,ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**- మరోసారి గుంటూరు జిల్లా ఏపియూడబ్ల్యూజే సేవలకు రాష్ట్ర గుర్తింపు**

**- గుంటూరు జిల్లాలో ఏపియూడబ్ల్యూజే కి బలమైన పునాది**




**జనసముద్రంన్యూస్,డిసెంబర్ 19 వినుకొండ, పల్నాడు జిల్లా,**

గుంటూరు జిల్లా ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో, లలిత హాస్పిటల్ సహకారంతో ప్రారంభించిన జర్నలిస్ట్ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం జిల్లాల వ్యాప్తంగా విశేషంగా కొనసాగుతోంది. తొలుత గుంటూరు జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు సుమారు రూ.18 లక్షల విలువైన వైద్య సేవలను రాయితీతో లలిత హాస్పిటల్ హెల్త్ కార్డుల ద్వారా పొందారు. అలాగే, 72 మంది కుటుంబ సభ్యులు ఉచిత ఓపి సేవలు కూడా పొందడం జరిగింది.

గుంటూరు జిల్లాలో హెల్త్ కార్డుల పంపిణీతో పాటు, అనారోగ్య సమస్యలు ఎదురైన సందర్భాల్లో జిల్లా కమిటీ, నగర కమిటీ సభ్యులు ఆస్పత్రుల ఎమర్జెన్సీ విభాగాలకు వెళ్లి జర్నలిస్టులను పరామర్శించడం, అవసరమైన సహాయ సహకారాలు అందించడం వంటి సేవలను కూడా అందిస్తున్నారు. ఈ సేవలు జర్నలిస్టులలో మరింత విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి.

జిల్లాలోని ప్రముఖ దినపత్రికలు, టీవీ చానెల్స్‌కు చెందిన జిల్లా ఇన్‌చార్జిలు ఏపీయూడబ్ల్యూజే సేవలను అభినందించడంతో పాటు, రాష్ట్ర, జిల్లా నాయకత్వ సేవలను కొనియాడడం జిల్లా కమిటీకి మరింత బలాన్ని అందించింది. ఈ గుర్తింపు ద్వారా జర్నలిస్టులకు మరిన్ని సేవలు అందించేందుకు జిల్లా కమిటీకి ఉత్సాహం లభించింది.

జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం సహకరిస్తున్న లలిత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాఘవ శర్మ, డాక్టర్ విజయలకు, అలాగే ఈ హెల్త్ కార్డు సౌకర్యాన్ని పల్నాడు, బాపట్ల, ఒంగోలు, మార్కాపురం జిల్లాలకు కూడా విస్తరించేలా చర్చలు జరిపి ఏర్పాటు చేసిన ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావుకు, ఈ సేవలకు తొలుత నాంది పలికిన ఎస్.ఎన్. మీరాకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

లలిత హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో, పల్నాడు జిల్లా కమిటీ మరియు నియోజకవర్గ కమిటీ సహకారంతో వినుకొండ నియోజకవర్గంలో 100 మంది జర్నలిస్టులకు ఈ రోజు జర్నలిస్ట్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

జిల్లా కమిటీ తరఫున కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి పంపిణీ దిగ్విజయంగా కొనసాగుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సమావేశాల ద్వారా కార్డులు అందజేశారు.

ఈ క్రమంలో గుంటూరు జిల్లాలోని గుంటూరు, తెనాలి,మంగళగిరి,పొన్నూరు,తాడికొండనియోజకవ ర్గ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులను జిల్లా కమిటీ మరోసారి అభినందించింది.

## పాలనా సంస్కర్తకు ప్రతిష్టాత్మక అవార్డు పై జిల్లా యాదవ సంఘం కూరాకుల బుజ్జి హర్షం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 19 ద్వారకాతిరుమల.**

రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిబద్ధత అంకితభావం కృషికి ఎకనామిక్ టైమ్స్ “బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్” అవార్డు నిజమైన గుర్తింపు ఇస్తుందని రాష్ట్ర బీసీ సేల్ సెక్రటరీ టిడిపి మరియు జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల బుజ్జి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో పాలన సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు నాలుగోసారి సీఎం గా బాధ్యతలు చేపట్టాక రెట్టించిన ఉత్సాహం తో పనిచేస్తున్నారు.

ముఖ్యమంత్రికి అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం ద్వారకాతిరుమలలో స్థానిక శ్రీకృష్ణ యాదవ కళ్యాణ మండపంలో కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలిపారు . చంద్రబాబుకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రానికే గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, ములకాల రాంబాబు, సన్నాల సత్యనారాయణ, కంచు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే మద్దిపాటి.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 19 ద్వారకాతిరుమల.**

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఆర్ట్స్ కళాశాలలో నూతన భవనాలను ప్రారంభోత్సవం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాంలో ఇంజనీరింగ్, ఎగ్జామినేషన్స్ , స్కూల్ ఆఫ్ కామర్స్ విభాగాలకు సంబంధించిన నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజమండ్రి విచ్చేసిన ఐటి విద్య మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ కి రాజమండ్రి ఎయిర్పోర్ట్ వద్ద ఘన స్వాగతం పలికిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి లోకేష్ కు గోదావరి జిల్లాల శైలి ఆత్మీయ స్వాగతం పలికారు.

